# యే దునియా హై జీ

## పాలడుగు వెంకటేశ్వరరావు

అర్ధరాత్రి దాటి చాలా సేపయింది

ఆకాశం నిండా నల్లటి బండ కొండల్లాగా కారు మేఘాలు క్రమ్ముకుని వచ్చాయ్ ఈదురు గాలి వీచ సాగింది హోరున మోత పెడ్తూ వకటే చలి!

గౌలిగూడ ఎలయిటింగ్ స్టేజి లోకి డిస్ట్రిక్టు బస్సులు వకటొకటే రాసాగేయ్ వాటిల్లో నుండి స్త్రీలు ఎల్లలు వృద్ధులు యువకులు యువతులు – సూట్కేసులు బ్రీఫ్ కేసులు ట్రంకు పెట్టెలు హోల్డాలు చక్కపెట్టెలు గోతాలు చేతి సంచులు పట్టుకుని దిగుతున్నారు కంగారుగా ఎక్కేటప్పుడూ కంగారే దిగేటప్పుడు కూడా అదే వరస!

ఈ క్షణాన్నో మరుక్షణంలోనో ఆకాశం బ్రద్దలయి కుండపోతగా వర్షం గట్టిగా కురిసేటట్టు వుంది బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కేంద్రస్థానం మచిలీపట్నం దగ్గర్లో నిలిచి వుందని అంత క్రితం రోజు సాయంత్రం రేడియో మరీ మరీ చెప్పింది ఎట్నుంచి ఎన్ని హెచ్చరికలు వచ్చినా మన దారి మనదే!

రిక్షా!

ఆటో

టాక్సి

వస్తావా?

కహాఁ జానా సాబ్?

మెహదీపట్నం

నహీ ఆతే సాబ్

క్యా వాహనా బోలో దేదేంగే హమ్ జరూర్ ఔర్ జల్దీ జానాచయ్

క్యా తీస్ రుపయే దేతే?

నయ్ నయ్ – వంటి పలకరింపులతో బేరసారాలతో ఆ ప్రదేశం నిండిపోతూ వుంది తెలుగూ వుర్దూలు బలవంతపు కాపురం చేస్తున్న వైనం అది!

అవసరం వున్న వాళ్ళు అడిగినంతా ఇచ్చి ఎక్కుతున్నారు వెళ్ళి పోతున్నారు వక పోలీస్ జీప్ జర్రున వచ్చి ఆగింది! ఇన్స్పెక్టర్ నలుగురు కాన్స్టేబుల్స్ దిగారు గబగబా ఎలయిటింగ్ ప్లాట్ ఫాం వద్దకు వచ్చి ఎవరి కోసమో చూడ సాగారు

చీరాల బస్ వచ్చిందా? ఇన్స్పెక్టర్ అడుగుతున్నాడు మేస్త్రీల్ని

నయ్సాబ్ వకతను చెప్పాడు వచ్చేటయిమయింది సాబ్

అప్పుడే బాపట్ల నుంచి బస్సు వచ్చి ఆగింది అందులో నుండి వక బ్రీఫ్ కేసు పట్టుకుని బాబ్డ్ హెయిర్ గాగుల్సు తో వున్న వక ఇరవయి సంవత్సరాల నవ యువతి దిగింది స్లీవ్ లెస్ జాకెట్! భుజానికి వ్రేలాడుతున్న హాండ్బాగ్ ఇన్స్పెక్టర్నీ కాన్స్టేబుల్సునీ వోరకంట గమనిస్తూ అదేం పట్టనట్లుగా ఆమె గేటు దగ్గరకు సాగి పోయింది చలాకీగా పమిట స్థానభ్రంశం చెందినా గమనింపు లేదు

ఆటో! మృదు మధుర స్వరంతో ఎల్చింది ఆ యువతి

ఆటో వాళ్ళు ఆమె చుట్టూ గుమికూడారు

ఎక్కడికి వెళ్ళాలి మేమ్ సాబ్?

జూ బ్లీ వాల్స్! చలేగా క్యా?

నయ్ ఆతే

నీకు ఎం కావాలో అడుగ అర్జంట్గా వెళ్ళాలి ప్లీజ్

పచాస్ రుపయాదేతే – గుబురు మీసాల ఎఱ్ఱ మిడిగుడ్ల జీబు జుట్టుతను అడిగాడు

చలో అంది ఆమె కదలికలలో విలాస విన్యాసం వుంది పరువం వుంది హొయలొలక బోస్తూ ఆమె ఎక్కి కూర్చుంది బ్రీఫ్ కేసుని జాగ్రత్తగా తన ప్రక్కన పెట్టుకుంది

హాండ్ బాగ్ను ఎడం చేతో తడుముకుని తృప్తిగా నిట్టూర్చింది దూరాన్నుంచే అంత వరకూ గమనిస్తూ నిల్చున్న ఇన్స్పెక్టర్కి ఎదో అన్పించగా అటు వయిపు గబగబా నాలుగడుగులు వేసాడు

ఎప్టీ రూపేస్! ఎప్టీ దేతే మేం సాబ్? అనుమానంగా అడిగాడు జీబు జుట్టు బయ్

దేతే చలో ఆమె తొందర పెట్టింది కయ్కూ దేర్?

నయ్ మేం సాబ్ ఉతరో హం నయ్ ఆతే అన్నాడు ఆటో వాలా

క్యోం?! ఎప్టీకి అయితే ఒస్తానని నువ్వే అంటివి గదా?

అంటిగానీ ఏక్ సౌరుపయే దేనా పడ్తా! అడుం బోయే సడక్ ఖరాబుదుందంటున్నర్

క్యా?!

ఔ మల్ల! ఏక్ సౌరుపయే ఇస్తే పస్త లేకుంటే రాను దిగ పొండ్రి ములాజ్ లేదు

సర్లే ఇస్తా పద

అచ్ఛీ బాత్ హై మేంసాబ్ – వుషారుగా అని ఆక్సిలరేటర్ తొక్కాడు

ఆటో డుర్ మని శబ్దం చేస్తూ స్టార్టయింది ఇన్స్పెక్టర్ సమీపించేలోగానే ఆటో పది అడుగులు సాగిపోయింది ఆటో నంబర్ని నోటు చేసుకుంటూ వుండగా – సార్ చీరాల బస్సు కోదాడ్ దగ్గర చెడిపోతే పాసెంజర్లని వేరే బస్సులలో ఎక్కించి పంపించిండంట – కానిస్టేబుల్ వచ్చి అన్నాడు

పెద్దగా వురిమి ప్రళయార్భటులలో దగ్గరలో ఎడుగు పడింది కరంటు పోయి గాడాంధకార మయమయింది కుండ పోతగా వర్షం కురవ సాగింది అబిమన్యుడి బాణం లాగ ఆటో దూసుకు పోతూ వుంది

మేం సాబ్! ఎడ నుండి వస్తున్రు? ఆటో డ్రయివర్ పలకరించాడు వుబుసుపోకకి అతన్ని వూరికే మవునంగా వుండే రకంగ అన్పించటం లేదు

నీకెందుకు? సూటిగానె ప్రశ్నించింది ఆమె కత్తితో కోసినట్లు

వూరికె అడిగిన అందమయిన ఆడ ఎల్లలు! వయసులో వుండ్రిని! తోడు లేదు! వంటరిగా రాత్రి పూట బస్సు దిగి అర్జంటుగా పరుగెత్తిస్తుండ్రి! అందుకని తోచక ఎదో వూరికె అడిగిన ఎమనుకోకుండ్రి ఎం లేదు నిద్ర వస్తుంది నిద్ర నాపుకోవటాన్కి ఎవో మాటలు అంతే మేం సాబ్ అన్నాడు సముదాయింపుగా




అట్లా అయితే నీ గురించి చెప్పు వింటాను అంది గడుసుగా'అతను చెప్పాడు

ఆమె వింటున్నట్లు నటించింది కాని ఆలో చనలు అక్కడ లేవు మనస్సు ఎక్కడెక్కడో తిరుగుతూ వుంది

ఆటో డ్రయివర్ గాథ ఈ ప్రకారం వుంది

అతని పేరు కిషన్‌రావు. తెలిసిన వాళ్ళు కిషన్ అంటారు. తలిదండ్రాదులయితే కిష్టయ్యా అంటారు. రవుడీ షీట్లో కిషన్‌రావ్ వురాఫ్ క్రిష్ణయ్యా అని రాస్కున్నారు.

'ఎవరెట్ల పిల్చినా పలుకుత. పేరులో ఏముంది? అసలు మనిషిని నేనే గద మల్ల!"

'అవును.' నవ్వింది ఆమె.

అతని తండ్రిది పెద్ద సంసారం. పేదరికంతో పెరిగాడు. చదువు వంట బట్టలేదు. తిరిగి తిరిగి కొన్నాళ్ళు వర్క్‌షాపులో పని నేర్చుకున్నాడు చివరికి ఆటో డ్రయివరయ్యాడు. వయస్సు రాగానే పెళ్ళి చేసారు. ఆరేళ్ళుగ కాపురం చేసాడు. ఆరుగురు పిల్లలు పుట్టుకు వచ్చారు.

'ఛూ నీ యవ్వ! దునియాలో కల్లా హిందూస్తాన్‌లోనే ఈపుటకలు ఎక్వ! పుట్టుకుని రాంగానే – అమ్మా బువ్వ! అయ్యా బువ్వ! సత్యెం చెప్తున్ మేంసాబ్. అయిదు వేళ్ళూ అందర్కి రోజూ నోట్ళోకి పోయేతలికి నా తల ప్రాణం తోకలోకి వస్తుందనుకోండ్రి'

'అవును మరి! రోజులు మండి పోతున్నాయి గద!'

'గంతేనా మరి?! ఆయిద్వరికి బట్టలు, చదువులు రోగాలు, రొష్టులూ నా మొకానాలూ. వసరం లెక్కన గిట్ల నేను గాబట్టి ఇవార్క సంసారాన్ని ఈడ్చు కొస్తున్నగాని. వక్క ఖుల్లా సవ్వానే అయితెప్పుడో దేశాల్బట్టి పొయ్యేవాడు. నిజం నమ్ముండి మేం సాబ్!'

ఆమె ఫకీ ఫకీ నవ్వింది.

'కిష్టయ్యా. నీ మాటలు చిత్రంగా వున్నయ్ అంది సానుభూతిని వ్యక్తం చేస్తూ.

'చిత్రమే మరి చిత్రం గాదా మేంసాబ్! గీ దునియా మొత్తం గొప్ప ఇచిత్రం మరి!' వున్నట్లుండి కరంటు వచ్చింది. దీపాలు వెలిగాయ్. నగరానికి కళ వచ్చింది.

ఇదేమిటి? డ్రయివర్ జూబ్లీ హిల్స్ అంటే మెహిదీపట్నం తీసుకొచ్చావ్? అంది ఆమె పరిసరాన్ని గమనించి

ఆ రోడ్ రిపేర్లల్ల వుంది ఇటుగా పోదాం ఎట్లయితేనే మయింది? నువ్వు నా కిచ్చేది నూర్రూపాలే గద మల్ల! ఎక్కు విస్వవుగ!

'అవుననుకో' అంటూ ఆమె హాండ్ బాగ్ తెరిచి. అందులోంచి వక నల్లని వస్తువు తీస చేతిలో పట్టుకుంది హాండ్ బాగ్ జిప్ మూసేసి బుజాన్కి తగిలించుకుంది

కరంట్ మళ్ళీ పోయింది దీపాలూ పోయేయ్ గాడాందకారం

ఆటో రోడ్డు ప్రక్కకి వెళ్ళి ఆగిపోయింది సఁరున

మేం సాబ్! జర దిగు తారా? సీట్లో కూర్చునే డిమాండ్ చేసాడు కిష్టయ్య

ఎమయింది? కిష్టయ్యా ఆటో ఎందు కాపావ్?

జర మీరు ఈడ దిగి పోయి ఆ సూట్కేసిచ్చి పోండ్రి పిల్లలు గలవాడ్ని గద కాదంటే జాగ్రత్త మల్ల! రేపూ మర్దరూ కావాల్నంటే ఎదురు తిరగండ్రి నేను మంచోన్ని గనక అంతలో వదిలి పెట్టున్న! నేనసలే పచ్చి నెత్తురు తాగే రౌడీని గుండాని ఇగో ఈ పేష్కత్తితో ఇప్పటికి పది కూనీలు చేసి తప్పించుక తిర్గుతున్న! తొందరగా పని కానీండ్రి మరి

జూ బ్లీ హిల్స్‌కి

ఇక్కడికి దగ్గరే దిగుండ్రి మల్ల జల్దీ! ఆ బ్రీఫ్ కేసు ఆదీ వదిలెయ్యండ్రి తొందర పెట్టాడు ఆమె నవ్వింది

అట్లనా? కిష్టయ్య జరా ఇటు చూడు నా చేతిలో ప్రేలటాన్కి సిద్ధంగా వున్న ఈ వస్తువు ప్రాణాలు తీసే ఆటో మాటిక్ ఎస్టల్! నీ దుర్మార్గానికి ఈ పాటికే ఒక గుండు నీ గుండెల్లోకి దూసుకుని పోయి వుండాల్సింది ఎల్లలు గలవాడవని వదిలేస్తున్నాను అంటూ ట్రిగ్గర్ నొక్కింది ఎస్టల్ నిప్పులు గ్రక్కింది ఆటో గజగజ వూగింది వూగి పోయింది. 'పాట్' మన్న ప్రేలుడుకు 'మీటర్' బ్రద్దలయి తునాతునకలయ్యింది కిష్టయ్య చెవులు అదిరి కిష్టయ్య గజగజ లాడాడు అతని వీపుకి ఆనించిన ఎస్టల్ కఠినంగా వుంది

మన్నించండి మేం సాబ్ బుద్ధి గడ్డి దిని గట్ల వొర్లిన ఇంకా ఆపండ్రి పోతున్న అని ఆటో స్టార్టు చేసాడు ముందుకు దూకించాడు ఆమె డైరక్షన్లు ఇచ్చింది

జూ బ్లీ వాల్స్ చివ్వర్న పాడుబడిన బంగళా ముందు ఆగింది ఆటో

ఆమె ఆటో దిగి పెన్ టార్చ్ వేసింది పర్సులోంచి రెండు పచ్చ నోట్లు తీస అతని చేత బెట్టింది

మిస్టర్! నూరడిగావ్! రెండు నూర్లిస్తున్నా ఎల్లలు గలవాడివని దుర్మార్గానికి పోక మంచిగా బ్రతుకు అంది ఈ సంగతి ఎవరికీ చెప్పక నీకేంగ్గు చేటు అంది అతను తలూపాడు

సలాం మేం సాబ్ వినయంగా సెల్యూట్ కొట్టాడు

ఆమె బ్రీఫ్ కేసు చేత బట్టుకొని బంగళా వయిపు నడిచి పోయింది చకచకా

ఆటో వెనుదిరిగి రివ్వున వూళ్ళోకి దూసుకు పోయింది జరిగిందంతా వక అజీబ్ కల లాగా అన్పించింది కిష్టయ్య వురఫ్ కిషన్‌రావ్‌కి వళ్ళంతా చమటలు సఁరున వచ్చి బార్ ప్రక్కన ఆటో ఆగింది కరంటు వచ్చింది బార్ బయట దీపాలు అందంగా వుజ్వలంగా ప్రకాశిస్తున్నయ్ అటు ఇటు చూడకుండా కిష్టయ్య బార్‌లోకి దూరాడు నాల్గు పెగ్గులు విస్కీ పరోటా చికెన్ మసాలా పట్టించాడు నూర్రూపాయలు వుద్ధరగా చేతికి వచ్చిన ఆనందం! జేబులో వున్న నోట్లు మారే వరకూ మనసు నిలువదు గద!

అటుగా వెళుతున్న పోలీస్ జీప్ ఆగింది ఇన్స్‌పెక్టర్ జీపు దిగి – ఆగి వున్న ఆ ఆటో నంబర్‌తో తను కాగితం మీద రాసుకున్న నంబర్‌ని పోల్చి చూసుకున్నాడు

గబగభా బార్‌లోపల్కి నడిచాడు అతన్ని చూడగానే కౌంటర్ దగ్గరి మనిషి మొహం విప్పారింది నమస్కారం! రండి సార్ మీ గురించే పోన్ చేద్దామనుకుంటున్నాను' అన్నాడు బార్ యజమాని ఆనందంగా ఎమిటి ఎమయింది? అని అడిగాడు ఇన్స్పెక్టర్ చిరునవ్వు నవ్వుతూ

వంద రూపాయల కౌంటర్ పీట్ నోట్ సార్ వకడు మార్చబోయాడు ఇప్పుడే

ఎక్కడ వాడు? ఇన్స్‌పెక్టర్ కళ్ళు మెరిసాయ్

ఇడుగో సార్ ఇతనే ఇచ్చాడు అని కిష్టయ్యని చూపించాడు బార్ బాస్ మరుక్షణం కిష్టయ్య వీపు మీద లాఠీ నాట్యం చేసింది నాకు తెలీద్సార్ ఎల్లలు గలవాడ్ని 'పేర్ క్రింద ఇంత క్రితమే మేంసాబ్ ఇచ్చింది లబలబలాడాడు. కిష్టయ్య కిష్టయ్యని తీసుకుని వెళ్ళి వూరి బయట జూ బ్లీ హిల్స్ అవతల వున్న ఆ పాడుబడిన బంగళాని చుట్టుముట్టారు సాయుధ పోలీసులు రాత్రికి రాత్రే తుపాను వర్షంలో నే

మేంసాబ్‌తో పాటు గ్యాంగంతా చిక్కింది కొన్ని పెట్టెల నిండా దొంగ నోట్లూ వాట్ని అచ్చు వేసే యంత్రాలూ అచ్చు నిపుణులూ – ఆ తర్వాత రోజునే చీరాలలో పట్టుబడ్డారు □




